సంపుటి - 6 నవంబర్ - 2022 సంచిక - 4

# జీవస్వరం

ఆధ్యాత్మిక మాస పత్రిక


తండ్రి గారి సందేశం.......................................... 3

పరస్పర ఐక్యత .......................................... 5

విశ్వాసి జీవిత సాక్ష్యం .......................................... 7

ఉత్తరించు (స్థల) ఆత్మల పండుగ.......................................... 9

బైబిల్ దర్శనం.......................................... 11

ఏంజెల్స్ కార్నర్.......................................... 14


శుభవచనం బైబిల్ క్విజ్.......................................... 15

ఇంద్రధనుస్సు.......................................... 17

యువ స్పందన .......................................... 18

బైబిల్ దృశ్యమాలిక.......................................... 22

శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు.......................................... 23


**ముద్రణానుమతి**

**బిషప్ ప్రిన్స్ అంతోని గారు**

**ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు**



**సంపాదక వర్గం**

ఫాదర్ సిజో
ఫాదర్ ఎబిన్
Mr. M. సత్యం
సిస్టర్ క్రిస్టీన CMC
Mrs. K. శ్రీలత
Mr. J. లూర్థు స్వామి



**జీవస్వరం**
**బిషప్స్ హౌస్**
మంచిర్యాల- 504 208
మంచిర్యాల జిల్లా
తెలంగాణ

Cell: 09398764408

Email ID - jeevaswarammagazineadb@gmail.com

**Jeevaswaram**
**Bishop's House**
Mancherial - 504 208
Mancherial Dist
Telangana State

సైన్యములకు అధిపతియైన ప్రభూ!

నీవు నరులను న్యాయబుద్ధితో పరిశీలింతువు.

వారి హృదయమును, మనస్సును పరీక్షింతువు.

నేను నా వ్యాజ్యమును నీకు అప్పగించితిని

కావున నీవు నా విరోధులకు

ప్రతీకారము చేయగా నేను చూతునుగా!

(యిర్మీయా 20,12)

సెప్టెంబర్ నెల
శుభవచనం బైబిల్ క్విజ్ విజేతలు

మొదటి బహుమతి
సి. శిరీష, మన్నెగూడెం
రెండవ బహుమతి
ఎ. వరుణ్ రాజ్, ఆదిలాబాద్
మూడవ బహుమతి
డి. రాజమణి, బెల్లంపల్లి

బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి

సెప్టెంబర్ నెల
ఇంద్రధనుస్సు విజేతలు

మొదటి బహుమతి
హర్షిత, మంచిర్యాల
రెండవ బహుమతి
జోసఫ్, గొల్లపల్లి
మూడవ బహుమతి
వి. వేదిక, రాంపూర్

బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి



# తండ్రి గారి సందేశం....

## " ఫలవంతమైన ప్రార్థన కలిగిన లక్షణాలు"

**క్రీస్తు నాథుని యందు ప్రియ సహోదరీ సహోదరులారా!**

ప్రియమైన సహోదరీ సహోదరులారా, మనమందరం అనుదినం ప్రార్థిస్తూ ఉంటాం. కాని మనం ప్రార్థన ఫలవంతమవ్వాలంటే, మన ప్రార్థన కేవలం ఆచారంగా మారిపోకుండ ఉండాలంటే, మనం మరియు మన ప్రార్థన కొన్ని లక్షణాలను కలిగి ఉండాలి. ఆ లక్షణాల గురించి ధ్యానిద్దాం.

**మనం కలిగియుండవలసిన లక్షణాలు**

**1. మనం దీనమనస్సుతో ప్రార్థించాలి**

''నేను వానలు కురియకుండా ఆకాశద్వారములు మూసి వేసినపుడు గాని, దేశమును నాశనము చేయుటకు మిడతలదండును పంపినప్పుడు గాని, అంటురోగములు వ్యాపింపజేసినపుడు గాని, ప్రజలు నాకు మొర పెట్టి, తమను తాము తగ్గించుకొని, తమ దుష్కార్యములను విడనాడుదురేని, ఆకాశమునుండి నేను వారి వేడికోలును ఆలింతును. వారి పాపములను క్షమింతును. వారి దేశమును అభివృద్ధిలోనికి తెత్తును'' (2 రాజుల దినచర్య 7,13-14). మనం దీన మనస్సుతో ప్రార్థించాలి. గర్వము మరియు ప్రార్థన రెండు కలిసి ఉండలేవు. మానవుడు నిస్సహాయుడు. యువత తమ బలము మీద, ధనికులు తమ ఐశ్వర్యం మీద నమ్మకం ఉంచుతారు. కాని నిజమైన విశ్వాసులు దీనమనస్సు కలిగి దేవుని ప్రార్థిస్తారు.

**2. మనం మెలకువతో, సిద్ధపాటు కలిగి ప్రార్థించాలి**

సిద్ధపడి మనం ప్రార్థించాలి. మెలకువగా ఉండి ప్రార్థన చేయుడని ప్రభువు తన శిష్యులకు తెలియజేశాడు (మత్తయి 26,41). "అన్నిటికిని తుది సమయము ఆసన్నమైనది. మీరు స్వస్థబుద్ధి గలిగి, మెలకువతో ప్రార్థింపగలిగి ఉండవలెను" (1 పేతురు 4,7). ప్రార్థించేవారు ఆశా నిగ్రహం కలవారై ఉండాలి. ఒకవేళ మనకు దేశ అధ్యక్షునితో మాట్లాడే అవకాశం వస్తే, మనం తప్పకుండా సిద్ధపడుతాము కదా. ప్రార్థన ద్వారా మనం దేవున్ని కలుస్తున్నాము. కాబట్టి ప్రార్థన చేయకముందు మనం సిద్ధపాటు కలిగియుండాలి.

**3. మనం దేవుని వాక్యం ఆధారంగా ప్రార్థించాలి**

మనం దేవునితో మాట్లాడక ముందు, దేవున్ని మనతో మాట్లాడనిద్దాము. లేఖనానుసారమైన ప్రార్థనా జీవితం మనకు ఉందని చెప్పుకొంటూ, దేవుని వాక్యాన్ని చదవకపోతే మన ప్రార్థన జీవితం యదార్థం కాదు అని మనం గ్రహించాలి. పవిత్ర గ్రంథాన్ని నిరాకరించి పవిత్ర గ్రంథపు దేవుని నుండి మనం ఏదీ పొందలేము.

**4. మనం మారు మనస్సు కలిగి ప్రార్థించాలి**

మన ప్రార్థన వినబడాలంటే, మనం మారుమనస్సు పొంది దేవుని వైపుకు తిరగాలి. "ఏలయన, మంచి వారిని దేవుడు కనిపెట్టుకొని

ఉండును. వారి ప్రార్థనలను ఎల్లవేళల ఆలకించును. కాని దుష్టులకు దేవుడు విరోధి అగును" (1 పేతురు 3,12). "ఆయన ఆజ్ఞలకు విధేయులమై, ఆయనకు సంతోషము కలిగించు పనులు ఒనర్తుము; కావున, మనము కోరు సమస్తమును ఆయన నుండి పొందెదము" (1 యోహాను 3,22). కీర్తన 66,18 ఇలా అంటుంది. "నా హృదయమున దోషము ఉండెనేని ప్రభువు నా వేడుకోలును ఆలించి యుండెడివాడు కాడు". కాబట్టి మనం మారుమనస్సు పొందినట్లయితే మన ప్రార్థనను దేవుడు తప్పక ఆలకిస్తాడు.

**మన ప్రార్థనకు ఉండవలసిన లక్షణాలు**

యేసు ప్రభు గెత్సెమనె తోటలో చేసిన ప్రార్థన మనకు పరిపూర్ణమైన మాదిరి. దేవుని కుమారుడైన యేసు ప్రభుకు ప్రార్థన అవసరమైనప్పుడు, మనకు ఇంకా ఎంత అవసరమైయుంటుంది? ప్రభువైన యేసు ప్రార్థన నుండి మనం చాలా నేర్చుకోవాలి.

**1. యేసు ప్రభు ప్రార్థన తీవ్రత కలిగి ఉంది**

"ఆయన బాధతో ఇంకను దీక్షగా ప్రార్థన చేయసాగెను. ఆయన చెమట రక్తబిందువులవలె భూమి మీద పడుచుండును" (లూకా 22,44). ప్రభువైన యేసు తీవ్రత కలిగి రెండోసారి మూడవసారి కూడా ప్రార్థించాడు.

**2. యేసు ప్రభు తనను తాను అప్పగించుకొని ప్రార్థించాడు**

ప్రభువైన యేసు మరణము పొందునంతగా వేదనపడ్డాడు. ఆయన "సాగిలపడి"నట్లు మత్తయి సువార్తలో (మత్తయి 26,39) "మోకాళ్లూని" అని లూకా సువార్తలో (లూకా 22,41) చూస్తాము. ప్రార్థన యందు ప్రభువైన యేసు తనను తాను తగ్గించుకొన్నాడు, అప్పగించుకొన్నాడు.

**3. యేసు ప్రభు పట్టుదలతో ప్రార్థించాడు**

ప్రభువైన యేసు అదే ప్రార్థనను మూడుసార్లు ప్రార్థించాడు, అయినా ఆయన తన విశ్వాసాన్ని కోల్పోలేదు. అన్యాయస్థుడైన న్యాయాధిపతిని గూర్చిన ఉపమానాన్ని ప్రభువు తెలిపాడు (లూకా 18,1-8). విసుకక నిత్యం ప్రార్థించాలని ప్రభువు మనకు తెలిపాడు. ఈ ప్రార్థన దేవునికి పరీక్ష కాదు, మనకే పరీక్ష. ఎంత శక్తివంతంగా ప్రార్థించాలో అంతగా ప్రభువు ప్రార్థించాడు, అయినా దేవుడు "కాదని" ఆయనకు జవాబు ఇచ్చాడు, అయినప్పటికీ ఆ జవాబుకు ప్రభువు "అవును" అని అన్నాడు.

**4. యేసు ప్రభు మెలకువ కలిగి ప్రార్థించాడు**

ఆత్మ సిద్ధమే కాని శరీరం బలహీనంగా ఉంది. యేసు ప్రభు ప్రార్థించుచుండగా శిష్యులు మేల్కొని ఉండాలని చెప్పాడు. కాని, వారు నిద్రించారు. ప్రార్థన పోరాటంతో కూడినదైయుంటుంది. విజయం గాని ఓటమి గాని ప్రార్థనలో ఉంది. ప్రార్థించకుండ మెలకువగా ఉండడం అహంభావం; మెలకువ లేకుండ ప్రార్థించడం వేషధారణ. "అన్నిటికిని తుది సమయము ఆసన్నమైనది మీరు స్వస్థబుద్ధి గలిగి, మెలకువతో ప్రార్థింపగలిగి ఉండవలెను" (1 పేతురు 4,7).

**5. యేసు ప్రభు విశ్వాసంతో ప్రార్థించాడు**

యేసు ప్రభు ప్రార్థనలకు దేవుడు "లేదు" అనే బదులిచ్చాడు. కాని, ఆయనకు పరిచర్య చేయడానికి దేవదూతను పంపాడు. "కనుక మీరు ప్రార్థింపుడు. ప్రార్థనలో మీరు దేనిని అడిగినను దానిని మీరు తప్పక పొందుదురు అని విశ్వసింపుడు" (మార్కు 11,24). "మీకు విశ్వాసమున్నయెడల మీరు ప్రార్థనలో ఏమి అడిగినను దానిని పొందుదురు" (మత్తయి 21,22). ''కాని అతడు విశ్వాసముతో అడుగవలెను. ఏ మాత్రమును అనుమానింప రాదు.

అనుమానించువాడు గాలిచే అటునిటు కొట్టుకొను సముద్ర తరంగము వంటివాడు" (యాకోబు 1,6). "విశ్వాసముతో చేసిన ఈ ప్రార్థన ఆ వ్యాధిగ్రస్తుని రక్షించును. ప్రభువు వానిని ఆరోగ్యవంతుని చేయును వాని పాపములు క్షమింపబడును" (యాకోబు 5,15). దేవుడు చేయగలడు అని మాత్రమే కాకుండ, దేవుడు తప్పకుండా చేస్తాడు అని విశ్వాసం నమ్ముతుంది. విశ్వాసము చాలా గొప్పది. కాబట్టి విశ్వాసంతో మనం ప్రార్థించాలి.

**6. యేసు ప్రభు "నీ చిత్తము నెరవేరనిమ్ము" అని ప్రార్థించాడు** "తండ్రీ! నీ చిత్తమైనచో ఈ పాత్రను నా నుండి తొలగింపుము. కాని నా యిష్టము కాదు. నీ చిత్తమే నెరవేరునుగాక" అని ప్రభువైన యేసు ప్రార్థించాడు (లూకా 22,42). "నీ రాజ్యము వచ్చునుగాక! నీ చిత్తము పరలోకమందు నెరవేరునట్లు భూలోకమందును నెరవేరునుగాక!" అని ప్రభువు పరలోక ప్రార్థనలో నేర్పించాడు (మత్తయి 6,10). దేవుని చిత్తం మన జీవితంలో జరగాలని మనం అనుదినం ప్రార్థించాలి.

కాబట్టి, ప్రియ సహోదరీ సహోదరులారా, మనం పైన చెప్పబడిన లక్షణాలను కలిగి ఉండుటకు ప్రయత్నిద్దాం. అదే విధంగా, మన ప్రార్థన జీవితం యేసు ప్రభు చేసిన ప్రార్థన మాదిరిని కలిగి ఉండుటకు శ్రమపడుదాం. ఆ విధంగా, ప్రార్థన వీరులుగా మారుదాం. మన దేవుడు గొప్ప దేవుడు. దేవుడు తప్పక మన ప్రార్థనలను ఆలకిస్తాడు, జవాబిస్తాడు.

**జీవము గలిగిన సజీవ దేవుని జీవస్వరం**
**మనలనందరిని జీవింపజేయును గాక. ఆమెన్.**

క్రీస్తు నందు మీ తండ్రి
**బిషప్ ప్రిన్స్ అంతోని**
ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు

## ఎఫాతా ధ్యానకేంద్రం, రెబ్బెన
## ఆధ్యాత్మిక కార్యక్రమాలు

1. ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు దివ్యసత్ప్రసాద ఆరాధన

2. ప్రతి శుక్రవారం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఉపవాస ప్రార్థన, ఆరాధన మరియు దివ్యపూజాబలి

3. ప్రతి బుధవారము ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పాపసంకీర్తనం మరియు కౌన్సిలింగ్

4. ప్రతి నెల రెండవ శుక్రవారం జాగరణ ప్రార్థనలు - రాత్రి 9.00 గంటల నుండి ఉదయం 5.00 గంటల వరకు

5. ప్రతి నెల మొదటి సోమవారము కేశఖండన (పుట్టు వెంట్రుకలు తీయడం)



# ఐక్యము – పవిత్రత

1. “ప్రియ మిత్రులారా! ఈ వాగ్దానములన్నియు మనకు ఒసగబడినవే. కనుక శరీరమును గాని, ఆత్మను గాని, అపరిశుద్ధ పరచు సమస్తము నుండి మనలను మనము శుద్ధి చేసికొందము. దేవునియందలి భయముతో పవిత్రముగ ఉండుటకు ప్రయత్నించుదము”

(2 కొరింతీ 7,1).

2. “మీరు మీ సత్కార్యముల వలన మూర్ఖప్రజల జ్ఞానహీన మాటలను అణచివేయవలెను. ఇది దేవుని చిత్తము. స్వేచ్ఛా జీవులుగ బ్రతుకుడు. కాని మీ స్వేచ్ఛ ద్వారా దౌష్ట్యమునుకప్పిపుచ్చకుడు. దేవుని దాసులుగనే జీవింపుడు” (1 పేతురు 1,15-16).

3. “తోడి ప్రజలతో ప్రశాంత జీవితమునకై ప్రయత్నింపుడు. పవిత్రమైన జీవితమును గడుపుటకై యత్నింపుడు. అది లేక ఎవరును ప్రభువును దర్శింపలేరు” (హెబ్రీ 12,14).

4. “మీరు పవిత్రులైయుండుడు. ప్రభుడనైన నేను పవిత్రుడను. నేను మిమ్ము వివిధ జాతులనుండి వేరు పరిచి నావారిని చేసికొంటిని. నా ప్రజలై యుండుడు” (లేవీయ 20,26).

5. “సోదరులారా! పరిశుద్ధమును దేవునికి ప్రీతికరమును అయిన సజీవయాగముగ మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని కనికరమునుబట్టి మిమ్ము బ్రతిమాలుకొనుచున్నాను” (రోమీ 12,1).

6. "ప్రభువు వలె పరిశుద్ధుడెవడును లేడు. ప్రభూ! నీవు తప్ప ఇక ఏ దేవుడును లేడు. మన దేవుని వంటి ఆశ్రయ దుర్గము వేరే లేదు" (1 సమూవేలు 2,2).

7. "మీరు దేవుని ఆలయమనియు, దేవుని ఆత్మకు నివాసమనియు మీకు తెలియదా?" (1 కొరింతీ 3,16).

8. "ఈనాడు మీరు పాపము నుండి విముక్తిపొంది, దేవునికి దాసులైతిరి. పవిత్రతకు చెందిన మీ ఫలితమును మీరు స్వీకరించితిరి. అంతేకాక, చివరకు మీకు శాశ్వత జీవితము లభించును". (రోమీ 6,22).

9. "మంచిదని తోచిన విధమున మన తండ్రులు ఈ కొలదిపాటి జీవితమునకై మనలను శిక్షించిరి. కాని ఆయన పవిత్రత యందు మనము పాలుపంచుకొనుటకై మన మేలు కొరకే దేవుడు మనలను శిక్షించును". (హెబ్రీ 12,10).

10. "సహజముగ మీరు పరిమితులగుటచే నేను మానవరీతిగా మాట్లాడుచున్నాను. ఒకప్పుడు మీరు దుష్కార్యములను చేయుటకై అపవిత్రతకును, దుష్టత్వమునకును, మీ అవయవములను అప్పగించితిరి. అదే విధముగ ఈనాడు మీరు మీ అవయవములను నీతికి దాసులుగ అప్పగించి పవిత్రులు కావలెను" (రోమీ 6,19).

11."మీరే నాకు యాజకరూపరాజ్యము. మీరే నా పవిత్ర ప్రజ యిస్రాయేలీయులతో నీవు చెప్పవలసిన మాటలు ఇవియే" (నిర్గమ 19,6).

12. "యావేనైన నేను మీకు ప్రభుడను. నేను పవిత్రుడను కనుక నా వలన మీరును పవిత్రులైతిరి. కనుక మీరు ఈ ప్రాకెడు జంతువుల వలన శుద్ధిని కోల్పోవలదు" (లేవీయ 11,44).

13. "ఆయన ఎదుట మనము పవిత్రులముగను, నిర్దోషులముగను ఉండుటకు లోక సృష్టికిపూర్వమే ఆయన మనలను క్రీస్తునందు తన వారినిగ ఎన్నుకొనెను" (ఎఫెసీ 1,4).

14. "అ పవిత్రత యందు జీవింపుమని దేవుడు మనలను పిలువలేదు. పవిత్ర జీవమును గడపుమనియే ఆయన పిలుపు" (1 తెస్సలోని 4,7).

15. "క్రీస్తు యేసునందు మీదైన ఈ మనస్తత్వమును మీ మధ్య ఉండనిండు" (ఫిలిప్పీ 2,5).

**"ప్రభూ! మా మీద మిక్కుటముగా కోపింపకుము. మా పాపములను సదా జ్ఞప్తియందుంచు కొనకుము. మమ్ము కరుణతో వీక్షింపుము. మేమెల్లరమును నీ ప్రజలము. (యెషయా 64,9)**



# విశ్వాసి జీవిత సాక్ష్యం

**గతసంచిన తరువాయి భాగం**

దేవుని కొరకు బ్రతికిన బ్రతుకే ఒక సాక్ష్యం. దేవుని కొరకు పడిన కష్టాలే ఒక సాక్ష్యం. దేవుని కొరకు మనం సమర్పించుకున్న జీవితమే ఒక సాక్ష్యం. దేవుని కొరకు మనం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలే ఒక సాక్ష్యం. మనం దేవుని కొరకు కోల్పోయిందే సాక్ష్యం. మనం దేవుని కొరకు మన శరీరంతో సజీవయాగంగా చేసిన పనులే సాక్ష్యం. ప్రభువు జీవితంలో అడుగడుగున అలాంటి సాక్ష్యాలే ఉన్నాయి. అందుకే ఆయన అంతకచ్చితంగా మాట్లాడుతున్నాడు. తండ్రి చేయమన్న క్రియలే చేశాను. అవే నా గురించి సాక్ష్యం మిస్తున్నాయి. తండ్రి మన గురించి పలికే క్రియలు ఏమైనా మన జీవితంలో ఉన్నాయా? ప్రియ స్నేహితులారా, ఒక్కసారి ఆత్మపరిశీలను చేసుకుందాం!

ఏఫెసీయులకు రాసిన 2వ అధ్యాయం 10వ వచనం ఒకసారి చదవండి. "క్రీస్తు యేసు ద్వారా సత్కార్యములు చేయు జీవితమునకై ఆయన మనలను సృజించెను ఆయన అట్టి జీవితమును మన కొరకై సిద్ధపరిచియే ఉండెను". సత్కార్యములు అనగా వాక్యసంబంధమైన క్రియలు, వాక్యానుసారమైన క్రియలు, వాక్యము తెలియజేసే క్రియలు, వాక్యము వలన మనకు ప్రత్యక్షపర్చబడిన క్రియలు. అవి తండ్రి మన కొరకు ఆయన రాసిన చేతి వ్రాతలు. అలాంటి సత్కార్యములు మనపై ప్రభావము చూపినప్పుడు, అలాంటి సత్కార్యములతో మన జీవితం కొనసాగితే, అదే మన జీవిత సాక్ష్యం! ఆ సత్కార్యముల గుండా మన జీవితం కొనసాగాలి, ముగిసిపోవాలి. అదే

విషయాన్ని ఎఫెసీ 2,10 మనకు నొక్కి చెబుతుంది. దేవుడు సత్కార్యముతో నిండిన అద్భుతమైన మన జీవిత సాక్ష్యాన్ని కోరుతుంటే మనమేమో ఆయన మనకు చేసిన మేలులను సాక్ష్యాలుగా చెబుతున్నాం. కాలునొప్పి తగ్గిందని, కడుపునొప్పి పోయిందని, కిడ్నీలో రాళ్లు మాయమయ్యాయని సాక్ష్యం చెబుతున్నాం. నిజమైన సాక్ష్యం జీవిత ప్రయాణంతో ముడిపడి ఉంది. బైబుల్ అదే నొక్కి చెబుతుంది. వినుట వలన విశ్వాసము కలుగును, ఆ మాటలు క్రీస్తుదై ఉండాలి. బైబుల్ ఇచ్చే సాక్ష్యం అదే! హెబ్రీయులకు రాసిన 11వ అధ్యాయం 1వ వచనం చదవండి. పూర్వకాలపు విశ్వాసులు తమ అచంచలమైన విశ్వాసము ద్వారానే దేవుని సాక్ష్యాన్ని పొందారు. సాక్ష్యం అనునది మన జీవిత క్రియలకు సంబంధించినది. విశ్వాసంతో నిలబడిన మనం దృఢమైన విశ్వాసంతో కట్టబడిన మన జీవితాలు, ఆ జీవితంలో దేవుని కోసం మనం చేసే సత్కార్యములు అవే మన జీవిత సాక్ష్యాలు. అవి తండ్రి మనకిచ్చిన క్రియలు. అలాంటి సత్కార్యముల ద్వారానే పూర్వపు విశ్వాసులు దేవుని సాక్ష్యాన్ని పొందారు. అవే జీవిత సాక్ష్యం. మరి మనం వినే సాక్ష్యాలు? అది సాక్ష్యం కాదు స్నేహితులారా! సాక్ష్యం అనునది మన జీవిత క్రియలకు సంబంధించినది. ఒక్కసారి మనం మనగడిచిన జీవితాన్ని వెనకకు తిరిగి చూసుకుంటే మన క్రియల ద్వారా జరిగించిన, ఒక్క నిజమైన సాక్ష్యం దేవుని సన్నిధిలో నమోదు అయ్యిందా? దేవుని కొరకు సత్క్రియలు చేస్తూ, దేవుని కొరకు శ్రమలనుభవిస్తూ, దేవుని కొరకు నిందల పాలవుతూ దేవుని కొరకు మనకున్న దాని నుండి ఖర్చు చేస్తూ, దేవుని కొరకు సాహోసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూ, దేవని కొరకు ప్రాణాన్ని లేక్కచేయక, దేవుని కొరకు ఆరోగ్యాన్ని లెక్క చేయక, దేవుని కొరకు ఏదైనా సరేనా మట్టుకు బ్రతుకుట క్రీస్తు, చావైతే లాభమే ఇలాంటి సత్క్రియలు మన జీవితంలో ఉన్నాయా? ఒక్కసారి మన జీవితాన్ని నిశితంగా పరిశీలించుకుందాం! ఎందరో మన పితరులు, విశ్వాసవీరులు ఇలాంటి సత్క్రియల ద్వారానే సాక్షాత్తు దేవుని ద్వారానే సాక్ష్యం పొందారు. బైబుల్ నుండి కేవలం ముగ్గురి జీవితాలను తరచు పరిశీలిద్దాం! ముందుగా తిరుసభకు పునాది రాయి అయిన పునీత పేతురు!

(ఇంకా ఉంది)

లూర్థుస్వామి,
బెల్లంపల్లి

"నేను నీ పేరు
నా అరచేతుల మీద
చెక్కుకొంటిని.
నీ ప్రాకారములు
నిత్యము
నా కన్నుల ఎదుట
నిలిచియున్నవి"
(యెషయా 49,16)



## ఉత్తరించు (స్థల) ఆత్మల పండుగ

**(దేహంచాలించిన సకల విశ్వాసులను జ్ఞాపకపరచుకొని వారి కొరకు ప్రత్యేక ప్రార్థనల సమర్పణ పండుగ (10వ శతాబ్ధం)**

నవంబరు మొదటి తేదీన జయసభ అనగా మోక్షంలో శ్రీసభ విజయోత్సవంను ఇక్కడ మనం కొనియాడాం. ఆ మరుసటి రోజే అనగా నవంబరు 2వ తేదీన యుద్ధసభ అనగా ఈ లోకంలోని విశ్వాస క్రైస్తవులు ఉత్తరించు సభ లేక స్థలంలో (దేవుని త్వరగా చడలేకపోతున్నామనే స్థితి) బాధను అనుభవిస్తున్న మరియు తమ పాపములన్నీ పరిహరింపబడే వరకూ అనగా ఆ స్థితిని దాటిపోయే వరకు వేచి ఉండాల్సిన బాధను పొందుచున్న మానవుల ఆత్మల సత్వర విముక్తికై దేవుని ప్రత్యేకంగా వేడుకునే పండుగను జరుపుకుంటున్నాం. ఆ విధంగా సకల పునీతులతో, ఉత్తరించు ఆత్మలతో మనకుగల ఆసాధారణ, బాంధవ్యమును తద్వారా సఖ్యతను బాధ్యతను శ్రీసభ ప్రకటింపజేస్తుంది. అనగా మోక్షంలోని విజయ క్రైస్తవులు ఒకరికొకరు ప్రార్థించుకొని ఫలభరితులౌతారని దైవ కుటుంబంగా అలరారుతారని.


విశ్వాసుల యొక్క ప్రార్థనలు, త్యాగక్రియలు ముఖ్యంగా దివ్యబలి పూజార్పణల ద్వారా ఈ ఉత్తరించు ఆత్మల విముక్తికై అవసరమని ట్రెంటు మహాసభ వెల్లడించింది. ఈ ఉత్తరించు స్థలంలోని ఆత్మలకు స్వయం సహాయం, లేక వేరే ఆత్మలకు సహాయం చేసే శక్తి ఉండదు. అందుకే వారిని దిక్కులేని

ఆత్మలు అంటాం. కాని పరలోకంలో నివసిస్తున్న ఆత్మలు, భూలోకంలో జీవిస్తున్న మానవులు దేవుని ప్రార్థించి బ్రతిమాలుకొని ఆయా ఉత్తరించు ఆత్మల బాధామయ కాలాన్ని తగ్గింప కలిగేలా చేయనగును. క్షమింపబడదగిన పాపాలన్నీ పరిహరింపబడి, అందుకు తగిన బాధలన్నీ భరించి ఈ ఉత్తరించు ఆత్మలు ప్రక్షాళణ అయిన పిమ్మట మాత్రమే విముక్తి అభించి దేవుని రాజ్యంలోకి ప్రవేశింప కలుగుతాయి. వారి పాపవిమోచనకై తగిన స్వల్ప కాలిక శిక్ష ముగించుకొని పశ్చాత్తాపాన్ని పొంది పాపబంధం నుండి ఉత్తరించు స్థితినుండి విడుదలైన పిమ్మట దేవుని కృపవల్ల పరిశుద్ధత పరిపూర్ణత అభించి ఆ యాత్మలు మోక్షం చేరుకోకలుగుతాయి. కనుక ఉత్తరించు స్థలంను శుద్ధీకరణ స్థలం, ప్రాయశ్చిత్త స్థలం అని పిలువదగును.

5వ శతాబ్దం నుండే ఈ ఉత్తరించు ఆత్మలు నిత్య విశ్రాంతి పొందుటకై ప్రార్థనలు దివ్యబలిపూజలు అర్పించే సంప్రదాయం ఉంది. కాని 'పునీత క్లూని ఒడిలో' వారి కృషివలన 10వ శతాబ్ధం నుండి ఈ సంప్రదాయం ప్రపంచ నలుమూలలకు వ్యాపించింది. మొదటి ప్రపంచయుద్ధంలో అసంఖ్యానమైన సైనికులు ప్రజలు ప్రాణాలు వదిలారు. ఈ సందర్భంగా క్రీ॥శ॥ 1915లో 15వ బెనెడిక్టు పోపుగారు ప్రతి గురువు ఈ ఉత్తరించు ఆత్మల పండుగరోజున మూడు దివ్యబలిపూజలు చేయ అనుమతి మంజూరు చేశారు. మొదటిపూజ వేదనలనుభవిస్తున్న ఉత్తరించు స్థల ఆత్మల నిత్య విశ్రాంతికోసంను, రెండవపూజ పరిశుద్ధ జగద్గురువు పోపుగారి ప్రత్యేక మరియు పొత్తు తలంపుల నెరవేర్పుకు, మూడవది మరియు అఖరిపూజకు గురువు యొక్క సొంత తలంపు కొరకును అర్పింప సెలవిచ్చారు. ఈ పూజలు అర్పించుటకు ముందు చనిపోయిన అయా వ్యక్తుల పేర్లు చెప్పి వారి ఆత్మల నిత్య విశ్రాంతి కోసమని, ఉత్తరించు స్థలం నుండి విమోచింపుమని ప్రభువును వేడుకుంటు గురువులు పూజలు సమర్పింప సెలవు పొందియున్నారు.

కతోలిక ఆచారము చొప్పున విశ్వాసుల విన్నప ప్రార్థనలు సల్పుట, సమాధుల స్థలాన్ని సందర్శించి ప్రత్యేక జపాలు, పాటలు మధ్య తీర్థ జలాలతో సమాధులను ఆశీర్వదించడం జరుగుతుంది. కొన్నిదేశాల్లో విశ్వాసులు, ప్రదక్షిణగా సాయంకాలం సమాధుల వద్దకువెళ్లి ప్రార్థనలు చేసుకుంటు కొవ్వొత్తులు, దీపాలు వెలిగిస్తారు. అవి వెలిగినంతసేపు రాత్రుళ్లు సందర్భోచిత గుర్తుగా వెలుగుతూనే ఉంటాయి. ఉత్తరించెడి దిక్కులేని ఆత్మల విముక్తి కోసం భక్తి ప్రదర్శించడంను ఒక గొప్ప క్రైస్తవ దాతృత్వంకు గుర్తుయని ప్రజలు కీర్తిస్తుంటారు. ఈ విషయంలో పునీత లియోనార్డుగారు "ఉత్తరించు స్థలం నుండి ఒక ఆత్మను నీవు విముక్తం చేయకలిగితే ఇక మోక్షం నీ చేతిలో ఉందని నమ్ము" అని బల్లగుద్ది చెప్తున్నారు. చనిపోయిన వార్లను ప్రార్థనా పూర్వకంగా మనం జ్ఞాపక పరచుకుంటే, దేవుడు తన తలంపును ఆశాభావాన్ని బలపరుస్తాడు. తద్వారా మనలను వీడిన మన సహోదరీ సహోదరులు క్రీస్తు పునరుత్థాన భాగ్యంలో తప్పక పాలుపంచుకొంటారు.

యేసు ప్రభుని దివ్యజ్ఞాన శరీరమైన భూలోక శ్రీసభ మరణించిన వారిపట్ల పూర్తి గౌరవంతో ఘనంగా స్మరించుకుంటుంది. భక్తితో మరణించినవారు యోగ్యమైన బహుమతిని పొందుదురని నమ్ముతుంది. నమ్మి ప్రార్థించినచో ఆ ఆత్మలు పాపవిముక్తి పొందుదురు. (2 మక్క 12,45) అని విశ్వసిస్తుంది. తన కష్టాలు శ్రమలు అన్నీ ఆ దిక్కులేని ఆత్మల కోసం సమర్పించుకుంటుంది" అని 2వ వాటికను కౌన్సిలు మనవి చేసింది.




గత సంచిక తరువాయి భాగం

**4.4.6 ఆవగింజ ఉపమానము 4:30-32**

ఆవగింజ విత్తనము చిన్నదైనను అది మొలకెత్తి పెద్ద వృక్షముగ మారును. ఆ విధముగానే చిన్నవి, అనామకమైన వాటి ద్వారా కూడా దేవుడు గొప్ప కార్యములు చేయగలడు. యెహెజ్కేలు ప్రవక్త ద్వారా కూడ తెలియజేసిన విషయమిదియే. ఒక చిన్న కొమ్మను నాటి గొప్ప వృక్షంగా చేయుదునని దేవుడు తెలియజేస్తున్నాడు (యెహెజ్కేలు 17,22-24). దేవుని రాజ్యము ఆరంభమున చిన్నదైనను, అది మహావృక్షముగా మారుతుంది. ఇది దేవుని చర్య. కావున మనము చిన్న విషయములలో నిరుత్సాహపడ కుండ దేవుని విశ్వాసపాత్రముగ జీవించాలి. దేవుని దృష్టిలో ఏదీ చిన్నది, ప్రాముఖ్యత లేనిది కాదు.

**4.4.7 ఉపమానముల బోధన ముగింపు 4:33-34**

మార్కు క్రీస్తు ఉపమానముల బోధను రెండు వచనాలలో సంక్షిప్తం చేశాడు. ఈ ముగింపులో మార్కు బహిరంగంగా ప్రజలకు ఉపమానములతో అంతర్గతంగా బోధించే యేసు, ఏకాంతంగా శిష్యులకు దైవరాజ్య విషయాలు బహిర్గతంగా, తేటతెల్లముగా మాట్లాడే తీరును తెలుపుతున్నాడు. ఏకాంతంగా శిష్యులకు వాటి అర్థమును వివరిస్తున్నాడు యేసు. వారికి తర్ఫీదునిస్తున్నాడు. దైవరహస్యములను పూర్తిగా గ్రహించి, అర్థం చేసుకోలేకపోయినను మన అనుదిన జీవితంలో మన ఇరుగుపొరుగులో జరిగే అతి సామాన్య సంఘనల ద్వారా దేవని లీలలు, చర్యలు

మనం గమనించాలి. అయితే 'వినుటకు వీనులున్నవాడు విననుగాక' అని ప్రభువు పలికినట్లు ఈ అతిసామాన్య దైనందిన సంఘటనల ద్వారా దైవచిత్తము, దేవుని చర్యలను గమనించి, స్వీకరించే హృదయముండాలి.

**4.5 తుఫానును గద్దించుట 4,35–41**

ఈ తుఫానును శాంతింపజేయు అద్భుత కార్యము ద్వారా మార్కు యేసు ప్రభువు చేసిన అద్భుతకార్యముల పరంపరను ప్రారంభిస్తున్నాడు. సరస్సు తీరమున పడవను వేదికగా చేసుకొని, ప్రజా సమూహమునకు బోధించిన యేసు ఆ బోధనను ముగించి అదే పడవమీద ప్రజా సమూహమును వీడి శిష్యులతో మరొక తీరమువైపు పయనమయ్యాడు. ఈ పయనంలో చెలరేగిన తుఫాను అలలను ప్రశాంతపరచి ప్రకృతి మీద తనకున్న ఆధిపత్యమును యేసు చాటాడు. ఈ అద్భుతక్రియలో యేసు వేసిన "మీరింత భయభ్రాంతులైతిరేల? మీకు విశ్వాసం లేదా?" అన్న ప్రశ్న ప్రతి ఒక్కరిని ఎటువంటి తుఫానులోనైన, అలజడిలోనైన చలించక, ఆందోళనకు గురికాక యేసునందు పూర్తి విశ్వాసముంచాలని కోరుతుంది. పరోక్షంగా "ఎందుకు భయపడుతున్నారు? దైవరాజ్యం, శక్తి నాయందు ఉన్నాయని విశ్వసింప లేరా?" అని ప్రశ్నిస్తున్నాడు. మనలోని అనేక భయాందోళనలకు యేసునందు విశ్వాసమే సమాధానం, ప్రశాంతత. యేసు చేసిన ఈ అద్భుతమునకు శిష్యుల నుండి సంభ్రమాశ్చర్యములకన్నా, విశ్వాసమును కోరాడు.

**4.6 దయ్యము పట్టినవానికి స్వస్థత 51:1–20**

యేసు కఫర్నాములో చేసిన మొదటి అద్భుతము, దయ్యము పట్టినవానికి స్వస్థత. ఇశ్రాయేలు ప్రజలలో యేసు చేసిన మొదటి అద్భుతము దయ్యము పట్టిన వానికి స్వస్థ (1,21–28). అదే విధముగ గలిలేయ సరస్సు ఆవలి తీరమున ఉన్న గెరాసేనుల దేశములో ప్రభువు చేసిన మొదటి అద్భుతం కూడా దయ్యము పట్టినవానికి స్వస్థత చేకూర్చుటయే. యేసు రాకడయే దుష్టశక్తుల నుండి సాతాను బంధము నుండి ప్రజలను విముక్తి చేయుట. ఇది కేవలం ఇశ్రాయేలు ప్రజలనే కాదు, అందరిని విముక్తి చేయుటయే. ప్రభు శక్తి ఇశ్రాయేలు ప్రాంతములోనే కాదు, అన్యుల ప్రాంత్రంలో కూడ నిరూపితమైనది. సాతాను, దుష్టశక్తులు ఎక్కడ ఉన్నను యేసు శక్తికి లోబడవలసినదే. ప్రభువు స్వస్థత చేయలేని మానవరుగ్మతలు లేవు. అయితే ఇక్కడ మనము గమనించవలసినది ఏమనగా! ఏ స్వస్థత అయినను ప్రభువు చిత్తప్రకారము జరుగవలసినదే. ఎవరూ కూడ యేసును ఆజ్ఞాపించలేరు. అధిక్షేపించలేరు. ఈ దయ్యము పట్టిన వానిని స్వస్థత చేయుమని ఎవరూ అడగలేదు. యేసే చొరవతీసుకొని దయ్యము పట్టి బాధపడుచున్న వానికి స్వస్థత చేకూర్చి మరలా మనిషిగా అతని గౌరవమును పునరుద్ధరించాడు. కావున యేసు ఏమి చేసినను, చేయకున్నను అది దైవరాజ్య పాలన ప్రకారము జరుగుతుంది. యేసునందు, యేసు ద్వారా జరుగు దైవపాలనలో అందరూ, యూదులు, యూదయేతరులు భాగస్థులే!



# "పిల్లలూ! యేసయ్య మిమ్ములను పిలుస్తున్నాడు"

**ప్రియమైన చిన్ని బిడ్డలారా!**

"ఆయన తల్లి సేవకులతో, ఆయన చెప్పినట్టు చేయుడు" అనెను (యోహాను 2,5).

యేసుని తల్లియగు మరియమ్మ ఆ సేవకులతో పలికిన ఈ మాటలు ఒక గొప్ప అద్భుతానికి కారణమయింది. యేసు ప్రభువు చెప్పినట్లు ఆ సేవకులు చేసినప్పుడు నీళ్ళు ద్రాక్షరసముగా మారి గొప్ప అద్భుతము అక్కడ జరిగింది. యేసుని ప్రియమైన బిడ్డలమైన మన జీవితములో కూడ ఇలాంటి అద్భుతాలు జరుగాలంటే యేసయ్య చెప్పినట్లు మనం చేయాలి. కాని యేసయ్య మాటలను మనం ఎలా వినగలము? యేసు ప్రభువు మాటలు ఆలకించడానికి, పరిశుద్ధ గ్రంథం మనకొక్క మంచి సలహానిస్తుంది. మన తల్లిదండ్రుల ద్వారా ఉపాధ్యాయుల ద్వారా యేసు ప్రభువు మనతో మాట్లాడుతూనే ఉన్నారు. వారిని ఆలకించినపుడు మనం యేసయ్యను ఆయన మాటలను ఆలకిస్తున్నాము. దాని ప్రకారం, మనం జీవిస్తే, మన జీవితములో యేసుప్రభువు గొప్ప అద్భుత కార్యములు చేస్తారు.

కావున, ప్రియమైన చిన్న బిడ్డలారా, తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులలో దేవుని దర్శించి, వారి మాటలు దేవుని మాటలుగా భావించి, దాని ప్రకారం జీవించి గొప్ప అద్భుతకార్యములు మన జీవితములో జరిగేటట్లు మనం జీవిద్దాం. యేసు ప్రభువు మనలందరిని దీవించునుగాక.

# శుభవచనం బైబిల్ క్విజ్

మీకా 1-7 అధ్యాయాలు

పేరు ............................ఇంటి పేరు.........................విచారణ ..............................

**I. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి** ఫోన్ నెంబర్..................................

1) అతడు తన ........................................................ మందిరము నుండి మాటలాడబోవుచున్నాడు.

2) నేను మిమ్ము .................................................................. తోడ్కొని వచ్చితిని.

3) నీ ...................................................................... పట్ల వినయముతో ప్రవర్తింపుము.

4) నా మట్టుకు నేను ............................................................... కొరకు వేచియుందును.

5) కాని మేము ....................................... వరకును మా ప్రభువైన .........................................
ఆరాధించి అతనికి లొంగియుదుము.

6) సమరియ యందలి ........................................................ పగులగొట్టుదురు.

7) కాని ప్రభువు నన్ను తన ................................., ......................................... నింపెను.

8) నేను ప్రభువునకు .......................................................... పాపము చేసితిని.

9) వారి చుట్టును ............................................................... జాలువారు నేల కలదు.

10) అతడు ప్రభువు .............................. ప్రభువైన దేవుని ...................... తన మందలను పాలించును.

11) అతడు ..................................................................... కొనివచ్చును.

12) నేను ........................................................ పొలములోని రాళ్ల కుప్పనుగా చేయుదును.

13) దొడ్డికి చేరిన ........................................................................ వలె మిమ్ము ప్రోగు చేయుదును.

14) మీరు దేవునికి మొరపెట్టు .......................................................................... వచ్చును.

15) నీవు ప్రాణములతో మిగిలియున్న నీ ...................................................... తప్పులు మన్నింతువు.

16) వారు ........................................................................ పైననేగాని నరులపై ఆధారపడరు.

17) ........................................................................ గొఱ్ఱెలకు ముందుగా నడచుచు వానికి దారి జూపును.

18) ప్రభువు ........................................................................ యెరూషలేము నుండి బయల్వెడలును.

19) మీలోని ధనవంతులు ........................................................................ పీడించుచున్నారు.

20) మీ పొరుగువారిని గాని, ........................................................................ నమ్మకుడు.

21) కాని జనుల ........................................................................ వలన వారు వసించు నేల ఎడారియగును.

22) ........................................................................ భయపడుటమే విజ్ఞానము

23) మీరు ........................................................................ కొనులదెల్ల నేను పోరున నాశము చేయుదును.

24) యాకోబు సంతతి పాపము చేసి ........................................................................ పై తిరుగబడిరి.


25) పడుకలపై మేల్కొని యుండి చెడు ........................................................................ పన్ను వారికి అనర్థము తప్పదు.

**శుభవచనం బైబిల్ క్విజ్ జవాబు పత్రాన్ని విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలో గానీ నవంబర్ నెల 25వ తేదీలోపు మాకు పంపించాలి.**

**వచ్చే నెల పాఠ్యాంశం: నహూము 1-3; హబక్కూకు 1-3; జెఫన్యా 1-3 గ్రంథాలు**

# ఇంద్రధనుస్సు

యేసు క్రీస్తును మన జీవితంలోనికి రాజుగా స్వీకరిస్తూ ఆ రాజు యొక్క బిడ్డలమైన మనం ఆయన కృప అనుగ్రహములు కోరుకుంటూ ఈ చిత్రాన్ని రంగులమయం చేద్దాం.




పేరు:..................................వయస్సు........తరగతి........స్థలం.................

సూచన :

1. కేవలం 15 సం॥ల లోపు పిల్లలే ఈ పోటీలో పాల్గొనాలి.
2. రంగులు నింపిన చిత్రాన్ని మీ విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలోగానీ నవంబర్ నెల 25వ తేదీలోపు మాకు పంపించాలి.

## కతోలిక బైబిల్‌లో 73 పుస్తకాలు ఉన్నాయి మరి ప్రొటెస్టంట్ బైబిల్‌లో 66 పుస్తకాలు మాత్రమే ఎందుకు ఉన్నాయి?

(గత సంచిక తరువాయి భాగం)

ఈ ఏడు పుస్తకాలపై అభ్యంతరాలను కొన్ని క్రైస్తవ సంఘాలు లేవనెత్తుతున్నాయి. కొత్త నిబంధన ఈ వివాదాస్పద పుస్తకాలను ఎన్నడూ ప్రస్తావించలేదని అందుకే అవి ప్రామాణిక పుస్తకాలు కావు అని వారు వాదిస్తున్నారు. కానీ ఆ వాదన సరైనది కాదు. ఎందుకంటే, ఉపదేశకుడు (ప్రొటెస్టంట్ బైబిల్లో ప్రసంగి) మరియు ఎజ్రా పుస్తకాలు కొత్త నిబంధనలో ఒక్కసారి కూడా ప్రస్తావించబడలేదు. అలాగైతే, ఉపదేశకుడు (ప్రొటెస్టంట్ బైబిల్లో ప్రసంగి) మరియు ఎజ్రా పుస్తకాలు ప్రామాణిక పుస్తకాలు కాకూడదు. కాని, కొత్త నిబంధనలో ఈ ఏడు పుస్తకాల గురించి చాలా సూచనలు, ప్రస్తావనలు ఉన్నాయి.

ఉదాహారణలు

1. సొలోమోను జ్ఞానగ్రంథము 2,12-20 ; మత్తయి 27,41-43

2. హెబ్రీయులు 11,35 ; 2 మక్కబీయుల గ్రంథం 7వ అధ్యాయం. యూదుల చట్టాన్ని మీరనందుకు దుష్టరాజుచే తల్లి మరియు ఆమె ఏడుగురు కుమారులు చంపబడ్డారు. దీనిని హెబ్రీయులు 11,35లో చూస్తాము.

3. ప్రకృతి ఆరాధనకు సంబంధించి రోమీ 1,19-25లో ప్రస్తావించబడిన దానిని సొలోమోను జ్ఞానగ్రంథము 13వ అధ్యాయములో చూస్తాము.

4. యోహాను 10,22లో యేసు స్వయంగా ప్రస్తావించిన ఆలయ ప్రతిష్ట 1 మక్కబీయుల గ్రంథం 4,55-59లో చూడవచ్చును. కానీ ఈ విషయాలు ప్రొటెస్టంట్ బైబిల్లో లేవు.

5. ఈ క్రింది వాక్య భాగాలను కూడా పరిశీలించండి.

తోబీతు 4,15 - మత్తయి 7,12

యూదీతు 13,18 - లూకా 1,42

1 మక్కబీయుల గ్రంథం 1,56-58;

హెబ్రీ 11,35-38

2 మక్కబీయుల గ్రంథం 12,43-44;

మత్తయి 5,28-29

సొలోమోను జ్ఞానగ్రంథము 10,21; మత్తయి 21,16

సీరా పుత్రుడైన యేసు జ్ఞానగ్రంథము 23,9; మత్తయి 5,34

బారూకు 3,33-39; మత్తయి 2,2 ; 9-10

ఆదిమ క్రైస్తవ సంఘ నాయకులు ఈ ఏడు పుస్తకాలను దైవిక ప్రేరణతో వ్రాయబడినది అని భావించలేదని కొందరు వ్యక్తులు ఆరోపిస్తున్నారు. ఆదిమ క్రైస్తవ సంఘ నాయకులు ఈ ఏడు పుస్తకాలను గురించి చెప్పినవి నిజం అని భావించే అదే కతోలికేతర వ్యక్తులు ఆదిమ క్రైస్తవ సంఘ నాయకులు కతోలిక సంఘం, దివ్యబలి, దివ్యసత్ప్రసాదం, పాపు గారి నాయకత్వం గురించి ఆదిమ క్రైస్తవ సంఘ నాయకులు చెప్పిన అనేక సత్యాలను సౌకర్యపూర్వకంగా వదలివేయడం విజ్ఞతతో ఆలోచించాలి. ఆ కాలంలో కతోలిక సంఘం మాత్రమే ఉండేది అనేది జగమెరిగిన సత్యం. పాలస్తీనులోని యూదులు ఈ ఏడు పుస్తకాలను ప్రామాణిక పుస్తకాలుగా పరిగణించలేదు అనే కారణం చేత వారు ఈ పుస్తకాల గురించి కొన్ని అభ్యంతరాలు చెప్పి ఉండవచ్చు కాని ఆ తరువాత అందరు

ఈ పుస్తకాలను దైవ ప్రేరణగా అంగీకరించారు అన్న దానికి నిదర్శనమే దాదాపు 1500 సంవత్సరాలు ఎటువంటి అభ్యంతరాలు లేకుండా ప్రపంచమంతా 73 పుస్తకాల పవిత్ర గ్రంథాన్ని దేవుని వాక్యంగా ఉపయోగించింది. మృత సముద్ర గుహలలో క్రీస్తు పూర్వం 3 వ శతాబ్దం నుండి క్రీస్తు శకం 1వ శతాబ్దం వరకు ప్రాచీనమైన "మృత సముద్రపు చుట్టలను" (Dead sea scrolls) కనుగొన్న సందర్భంలో తోబీతు మరియు సీరాపుత్రుడైన యేసు జ్ఞానగ్రంథములు కూడా ఉన్నాయి. ముందు చెప్పబడిన పుస్తకాలు యెషయా గ్రంథము మరియు ఇతర పాత నిబంధన పుస్తకాలతో కనుగొనబడినందున అప్పటి ప్రజలు ఈ పుస్తకాలను కూడా ప్రామాణిక పుస్తకాలుగా భావించారని మనకు అర్థమవుతుంది.

లూథర్ తన సంస్కరణను ప్రారంభించడానికి ముందే అదే శతాబ్దంలో అంటే 1450లో గుటెన్‌బర్గ్ మొట్టమొదటి సారి బైబిల్ గ్రంథాన్ని ముద్రించాడు. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా అచ్చువేయబడిన పుస్తకం బైబిల్. మొట్టమొదటి సారిగా ముద్రించబడిన బైబిల్లో ఈ ఏడు పుస్తకాలు కూడా ఉన్నాయి అన్నది చారిత్రాక సత్యం. ఆ ఏడు పుస్తకాలలోని విషయాలు మార్టిన్ లూథర్ విశ్వసించి ప్రకటిస్తున్న ఆయన వ్యక్తిగత సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఉండటమే పాత నిబంధనలోని 7 పుస్తకాలను ఇష్టపడకపోవడానికి అంగీకరించకపోవడానికి కారణమై ఉండవచ్చు. కానీ, "బైబిల్ మాత్రమే" సరిపోతుంది అనే సిద్ధాంతాన్ని ప్రకటించిన మార్టిన్ లూథర్ అదే పరిశుద్ధ గ్రంథాన్ని సవరించాడు అన్నది ఆశ్చర్యకరమైన విషయం.

ప్రియసహోదరీ సహోదరులారా, ఈ ఏడు పుస్తకాలు పవిత్ర బైబిల్లో భాగమే. ఇది సత్యం, యదార్థం. కాబట్టి, ఎటువంటి అనుమానాలు లేకుండా ప్రతి రోజు దేవుని వాక్యాన్ని చదువుదాం, పాటిద్దాం మరియు ప్రకటిద్దాం.

## శుభవచనం బైబిల్ క్విజ్‌లో పాల్గొనే వారందరికి శుభవార్త

2021 బైబిల్ క్విజ్ సిరీస్‌ను మనం పూర్తి చేసుకున్నాము. ఇక జనవరి నెల నుండి క్రొత్త సిరీస్‌ను ప్రారంభిస్తున్నాము.

1. ప్రతి నెల అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి నెల చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి.

2. ప్రతి నెల క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి పేరు మరియు మార్కులు వ్రాసి ఉంచుతాము. ఇలా అన్ని నెలలు క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి సంవత్సరం చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి. మొదటి బహుమతి రూ॥ 10,000/-లు, రెండవ బహుమతి రూ॥ 8,000/-లు, మూడవ బహుమతి రూ. 6,000/- సంవత్సరములోని అన్ని పరీక్షలలో పాల్గొన్నవారికి ప్రోత్సహక బహుమతులు ఇవ్వబడుతాయి.

**మీరు ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము.**



# తల్లి మరియ: యేసుని వెంబడించుటలో యవ్వనస్తుల ఆదర్శం

యేసుని వెంబడించుటలో నేటి యువతకు పరిశుద్ధ మరియమ్మ యొక్క జీవితం ఒక చక్కటి ఉదాహరణ. "ప్రభువు పలికిన వాక్కులు నెరవేరునని విశ్వసించిన నీవెంత ధన్యురాలవు!" ఇది పరిశుద్ధ మరియతల్లి ఎలిశబేతమ్మను సందర్శించుటకు వెళ్ళినప్పుడు ఎలిశబేతమ్మ మరియమ్మతో పలికిన మాటలు. గాబ్రియేలు దూత ద్వారా తండ్రి దేవుడు తనతో మాట్లాడిన మాటలు విని విశ్వసించిన పరిశుద్ధ మరియమ్మ ధన్యురాలిగా మారింది. పరిశుద్ధ మరియమ్మతో గాబ్రియేలు దూత పుట్టబోవు బిడ్డ గురించి చాలా గొప్పగా వివరించింది. "ఆయన మహనీయుడై, మహోన్నతుని కుమారుడని పిలువబడును. ప్రభువగు దేవుడు, తండ్రియైన దావీదు సింహాసనమును ఆయనకు ఇచ్చును. ఆయన సర్వదా యాకోబు వంశీయులను పరిపాలించును. ఆయన రాజ్యమునకు అంతమే ఉండదు" (లూకా 1,32-33).


కానీ, నిజానికి యేసు ప్రభు జన్మించిన తర్వాత గాబ్రియేలు దేవదూత చెప్పినదానికి వాస్తవంగా జరుగుతున్న పరిణామాలకు అస్సలు సంబంధమే లేకుండెను. దేవదూత జన్మించబోయే శిశువు మహనీయుడై, అత్యున్నత సింహాసనముపై కూర్చుంటారు అని మరియమ్మతో చెప్పారు. కాని, నిజానికి ఆ శిశువునకు జన్మనివ్వటానికి కొంచెం స్థలం కూడా మరియమ్మకు దొరకలేదు. గాబ్రియేలు దూత

"ఆయన రాజ్యమునకు అంతమే ఉండదు అని చెప్పారు. కాని వాస్తవానికి ఆయనయే సిలువ వేయబడి మరణించారు.

ఈ విధంగా ఆ శిశువు గురించి చెప్పబడిన మాటలకు, ఆయన జీవితంలో జరుగుతున్న పరిణామాలకు అసలు సంబంధమే లేదు. అయినప్పటికీ, పరిశుద్ధ మరియమ్మ దేవుని మాటలు నెరవేర్చబడుతాయి అని విశ్వసించింది. అది ఆమె యొక్క విశ్వాసము. ఇప్పుడు మనందరికి తెలిసినట్లుగా యేసు ప్రభుని యొక్క రాజ్యానికి అంతమే లేదు ఇది శాశ్వతమైన రాజ్యం. ఈ రాజ్యంలో తమ సంపదలను కూడబెట్టుకొనువాడు, వాటిని ఎన్నటికినీ కోల్పోడు.

ప్రియ సహోదరులారా! యిర్మీయా 29,11లో చెప్పబడినట్లు "నేను మీ క్షేమము కొరకు ఉద్దేశించిన పథకములు నాకు మాత్రమే తెలియును. నేను మీ అభివృద్ధినేగాని వినాశనమును కోరను. నేను మీకు బంగారు భవిష్యత్తును నిర్ణయించితిని" ఇది మన కోసం ఒసగబడిన దేవుని వాగ్దానం దీనిని మరియతల్లి విశ్వసించినట్లు మనమును విశ్వసించినట్లయితే మనకునూ బంగారు భవిష్యత్తు ఉంటుంది. పరిశుద్ధ తల్లి మరియ వలె మనమునూ ఆయనను ఆయన మాటలను విశ్వసించినట్లయితే మన పరమతండ్రిని తప్పుకుండా చేరుకోగలము.

## ప్రార్థనాంజలి ప్రార్థన పుస్తకము




ఈ ప్రార్థనా పుస్తకము కుటుంబంలోని ఒక అమూల్య నిధిగా పరిగణించి దీనిని ఉపయోగించుకొని, ఆధ్యాత్మిక ఎదుగుదల కోసం కృషి చేయండి. ఇందులోని మొదటి భాగంలో అందరు నేర్చుకోవాల్సిన ప్రాథమిక ప్రార్థనలున్నాయి. రెండవ భాగంలో, విశ్వాసులందరు తెలుసుకోవాల్సిన విశ్వాస సత్యాలు కనిపిస్తాయి. ఈ సత్యాలను అందరు శ్రద్ధగా చదివి నేర్చుకోవాలి. మూడవ భాగంలో వివిధ సందర్భాల కొరకు ప్రార్థనలు కలవు. ప్రతిదినం కుటుంబంలో ప్రార్థించాల్సిన ప్రార్థనలు నాలుగవ భాగంలో ఉన్నాయి. తపస్సు కాలంలోని శుక్రవారాల్లో సిలువ మార్గము చెప్పడానికి వీలుగా ఐదవ భాగంలో సిలువ మార్గం ముద్రించడం జరిగింది. ఈ పుస్తకాన్ని మీ ఆత్మీయ మిత్రునిగా భావించి ఎల్లప్పుడూ ప్రార్థనా శక్తితో జీవించే అలవాటును స్వంతం చేసుకోండి.

**ప్రతులకు మమ్ములను సంప్రదించండి.**

# బైబిల్ దృశ్యమాలిక


హెబ్రీయులు వెళ్లి తరువాత
ఫారో మనసు మార్చుకున్నాడు ...
బానిసలను పోనియ కూడదు. త్వరగా వెళ్లి పట్టుకురండి ....
ఎర్ర సముద్రం ఒడ్డున యిస్రాయేలీయులు
అరుగరుగో ఈజిప్టు సైన్యం!
ఈజిప్టులో మాకు గోతులు లేకనా ఇక్కడ చావడానికి మమ్ము నడిపించుకొచ్చావు?
భయపడకండి! యెహోవా మనలను కాపాడతాడు
??!
!!!
?

# జూలై - శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు

**ఓబద్యా 1 అధ్యాయం ; యోనా 1-4 అధ్యాయాలు**

1). యోనా (యో 1,7)

2). ఓబద్యా (ఓ 1,1)

3). ప్రభువు, చేప (యో 1,17)

4). దేవుడు ( యో 3,10)

5). రక్షణము (యో 2,9)

6). మూడు నాళ్లు (యో 3,3)

7). మిత్ర (ఓ 1,7)

8). బ్రతుకుట (యో 4,8)

9). దుష్కృత్యములు (ఓ 1,15)

10). నీనెవెకు (యో 1,2)

11). నావికులు, దేవునికి (యో 1,5)

12). సంతోషించెను (యో 4,6)

13). దేవుని (యో 3,5)

14). లక్షయిరువది వేల (యో 4,11)

15). గిలాదును (ఓ 1,19)

16). నిండు మనసుతో (యో 3,8)

17). అపమార్గము (ఓ 1,3)

18). దేవుని (యో 1,9)

19). ఆపదలో, గోడు (యో 2,2)

20). దయ, నెనరు, కోపించువాడవు (యో 4,2)

21). ప్రభువునైన (ఓ 1,15)

22). మంట (ఓ 1,18)

23). కష్టముల (ఓ 1,13)

24). తెమాను (ఓ 1,9)

25). దేవుడు (యో 4,8)

**వచ్చే నెల పాఠ్యాంశం: నహుము 1-3; హబక్కూకు 1-3; జెఫన్యా 1-3 గ్రంథాలు**

# శుభాకాంక్షలు అందించండి



**జన్మదినం, వివాహము, వివాహ వార్షికోత్సవ, విచారణ పండుగలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేయాలనుకునేవారికి ఇదొక సదావకాశం. మీరు మీ ఫోటోను, ప్రచురించవలసిన వార్తను పంపించినట్లయితే మేము మీ తరుపున ఈ మాసపత్రికలో శుభాకాంక్షలు ప్రచురిస్తాము.**

బ్లాక్ & వైట్ ఫుల్ పేజీ రూ. 1000/-

బ్లాక్ & వైట్ ఆఫ్ పేజీ రూ. 500/-

బ్లాక్ & వైట్ క్వాటర్ పేజీ రూ. 250/-

ఈ సదావకాశమును వినియోగించుకొని మీ కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేయండి.

**వివరాలకు సంప్రదించండి**

9440874028

**రచయితలారా, గమనించండి ! వెంటనే రచనలు పంపండి!**

ఆధ్యాత్మిక స్ఫూర్తినిచ్చే రచనలు, కథానికలు, కవితలు, పిల్లల కథలు, మన విశ్వాసం గురించిన వివిధ అంశాలపై సామాజిక స్ఫూర్తినిచ్చే రచనలు వెంటనే పంపండి. **మీ రచనలు ప్రతినెల 12వ తేదిలోగా చేరాలి.** అలస్యంగా వచ్చే రచనలు పరిశీలింపబడవు.

**వివరాలకు సంప్రదించండి**

9398764408

**ఈ పత్రికను పొందాలనుకునే వారు మీ వివరాలు, అడ్రస్ మాకు పంపించండి**

**వార్షిక చందా 120 రూ॥లు**

**మా అడ్రస్**

**జీవస్వరం**

బిషప్స్ హౌస్, మంచిర్యాల - 504 208

మంచిర్యాల జిల్లా, తెలంగాణ

Cell : 9398764408, e-mail : jeevaswarammagazineadb@gmail.com